# బెల్లంపల్లి నూతన డ్రైన్ నిర్మాణ పనులకు భూమి పూజ





**బెల్లంపల్లి,అక్టోబర్24(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు స్థానిక 4వ వార్డులో రూ.3 లక్షల అంచనాతో నూతన డ్రైన్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ కె.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే వినోద్ సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు.అదేవిధంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని బెల్లంపల్లి డెవలప్ చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం అని వారు తెలిపారు.ఈ కార్యక్ర మంలో వార్డ్ కౌన్సిలర్ షేక్ అస్మా యూసుఫ్, మున్సిపల్ కమి షనర్ శ్రీనివాసరావు ఎఇ సందీప్, ఈవో షేక్ గోరే ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది,బస్తి ప్రజలు తదితరులు ఉన్నారు.

# బెల్లంపల్లి నూతన కూరగాయల సముదాయానికి మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలి..





**బెల్లంపల్లి,అక్టోబర్ 24 (సూర్యరేఖ)** భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి కామ్రేడ్ అమరజీవి గుండా మల్లేష్ పేరును నామకరణం చేయాలని జిల్లా కలెక్టర్ మంచిర్యాలకి మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈ ఈ కార్యక్రమంలో వారు మాట్లాడు తూ...గతంలో గుండా మల్లేష్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూరగాయల మార్కెట్ ని, వర్షంలో తడిసి షెడ్లు పడిపోతే వారికి సహాయ సహకారాలు, అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్ బెల్లంపల్లి,సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఆడెపురాజ మౌళి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ మేకల దాస్, కామ్రేడ్ జోగుల మల్లయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి,బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు గుండా మాణిక్యం, మిట్టపల్లి పోలు, చాడమహేందర్ రెడ్డి,దేవి పోషన్న, బియ్యాల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ బస్తి 33 వ వార్డులో కుక్కల బీభత్సవం ఒకే రోజు ఇద్దరిని కరిచిన కుక్కలు..



**బెల్లంపల్లి,అక్టోబర్24 (సూర్యరేఖ)** బెల్లంపల్లి హనుమన్ బస్తీలో హ్యాండ్ క్యాఫ్ట్ వ్యక్తి వాళ్ళ ఇంటి ముందు నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి మీద పడి దాడి చేశాయి.దీంతో వృద్ధుడికి పలుచోట్ల కుక్క కరిచిన గాయాలు విషయం కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ తెలుసుకొని గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయపడిన వారికి చికిత్స చేయించి రేబిస్ వైరస్ సోకకుండా ఇంజక్షన్స్ ఇప్పించారు.ఈ విషయంపై కౌన్సిలర్ మాట్లాడుతూ... బస్తీ ప్రజలు ఎవరు కూడా అవసరం ఉంటే తప్ప బయట తిరగవద్దని,ఇంట్లో చిన్నపిల్లలు ఆరుబయట, రోడ్లమీద ఉన్నప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.కుక్కల విషయంపై ఇప్పటికే చాలాసార్లు సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, న్యాయ వ్యవస్థలో కుక్కలను చంపకూడదని ఉండడం వలన వాటి గురించి సరైన చర్యలు తీసుకోలేకపోతున్నామని తెలిపారు.త్వరలోనే కోర్టు ద్వారా ఆదేశాలు వచ్చిన తర్వాత కుక్కల నివారణ చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు కుక్కల విడుదతో పెద్దలు, చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నామని, ఇకనైనా కుక్కలను పట్టుకొని ఊరి బయట వదిలేయాలని తెలిపారు.

# పేద విద్యార్థుల అభివృద్ధే, "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం లక్ష్యం

**రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్టాల అధ్యక్షుడు దేవలూటి శంకర్**



**కొల్చారం,అక్టోబర్ 24(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,లో గత కొన్నేళ్లు గా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ మెరిట్ ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక,పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్టాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం,వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి, సంక్షేమం కోసం తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.వివిధ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు, ఉపాధ్యాయుల,పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్టాలలో విస్తరింపస్తామని ఉమ్మడి తెలుగు రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ తెలిపారు.రజకులు అనేక ప్రాంతాలు,జిల్లాలలో వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అటువంటి విద్యార్థులకి మా సంస్థ చేయూతని అందిస్తుందని,పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

**ముత్తారం ఎంపిడివో సురేష్.**

**ముత్తారం,పెద్దపల్లి(సూర్యరేఖ)** మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ సూచించారు. మండలంలోని హరిపురం గ్రామంలో మంగళ వారం ఎంపీడీవో సురేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలోని శానిటైజింగ్ పనులను పరిశీలించి గ్రామపంచాయతీని తనిఖీ చేశారు.ప్రతి వార్డులలో పరిశుభ్రత నిర్లక్ష్యం వహించ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు.అనంతరం జిల్లాలపల్లె ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.



## నూతన చట్టంలో అసైన్డ్ రైతులకు అవకాశం కల్పించాలి..

**భూ అసైన్డ్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు**



**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** నూతనంగా తీసుకువస్తున్న ఆర్ ఓఆర్ 2024 చట్టంలో రాష్ట్రవ్యాప్తంగా సాదా బైనమాల ద్వారా కొనుగోలు చేసి మూకపై ఉండి భూమిని సాగు చేసుకుంటున్నా అటువంటి నిరుపేద రైతులకు అవకాశం కల్పించి పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వాలని అసైన్డ్ బూ సమితి రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు డిమాండ్ చేశారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ...చిన్న సన్నకారు రైతులను దృష్టిలో పెట్టుకొని రాష్ట ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగేలాగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షలపై చీలుకు ఉన్నటువంటి అసైన్డ్ భూములలో 90 వేల ఎకరాల వరకు పేదలు సాదా బైనమాల ద్వారా కొనుగోలు చేసుకున్నారని తెలిపారు.వీరికి పట్ట పాసుబుక్ ఇప్పించాలని వీరికి పాస్ బుక్ లు లేకపోవడం వలన రైతు బీమా,రైతు బంధు లాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు.కాబట్టి నూతన చట్టంలో అవకాశం కల్పించాలని రాష్ట ప్రభుత్వాన్ని రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేష్, నర్సింహారెడ్డి, ప్రశాంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం..





**నిజాంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం,నందగోకుల్ గ్రామాలలో గురువారం రామాయంపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ వైస్ చైర్మన్ సులోచన వెంకటస్వామిగౌడ్, పరిపాటి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రవి నాయక్,జైల్ సింగ్,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రాజు, సుభాష్,గ్రామ రైతులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట డివిజన్ పరిధిలో డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రారంభం..



**రామాయంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** రాష్ట్రస్థాయి వ్యవసాయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో డిజిటల్ క్రాఫ్ సర్వేను ప్రారంభించారు.రామాయంపేట ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ రామాయంపేటలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...రామాయంపేట వ్యవసాయ డివిజన్ వ్యాప్తంగా 14 క్లస్టర్లలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో రైతుల సర్వే నంబర్లు,సబ్ డివిజన్ల వారీగా డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ప్రత్యేకంగా రూపొందించినటువంటి ఆప్ ద్వారా డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.క్షేత్రస్థాయిలో ఏర్పడినటువంటి వివిధ సాంకేతిక పరమైన ఇబ్బందులను ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.డిజిటల్ క్రాఫ్ట్ విధానం ద్వారా క్లస్టర్ వారిగా మండలాల వారీగా ఎంత విస్తీర్ణంలో పంటలు పండిస్తున్నారు.వచ్చే సీజన్ కు సంబంధించి ఎరువులు విత్తనాల ప్రణాళిక చేసుకోవడానికి ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి..



**రామయంపేట,అక్టోబర్24 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన చాకలి నాగరాజు (38)అనే యువకుడు గురువారం ఉదయం తన వ్యవసాయ పొలం బోరు వద్దకు వెళ్లిన రైతు విద్యుత్ తీగ తెగిపోవడంతో స్టాటర్ సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు రామాయంపేట ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆల్ ఇండియా యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీలకు మెదక్ జిల్లా నుండి అయిదుగురు ఎంపిక.







**చేగుంట,అక్టోబర్24(సూర్యరేఖ)** ఇటీవల కూకట్ పల్లి జేఎన్టీయూ కాలేజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీలలో మెదక్ జిల్లా నుండి అయిదుగురు క్రీడాకారులు ఎంపికైనారని కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.ఎంపికైన వారిలో కరణం నిశాంత్ ఫాయిల్ విభాగంలో ఎంపికవుగా,శ్రీశాంత్ ముఖేష్ ఈపీ విభాగంలో జవాదుద్దీన్,సాబేర్ విభాగంలో ఎంపికవ్వగా రాజేశ్వరి ఈఫీ విభాగంలో ఎంపికైంది. నిశాంత్ దుందిగల్ లోని ఐఏఆర్ ఈ కాలేజీలో బిటెక్ (సిఎస్సి)థర్డ్ ఇయర్ చదువుతుండగా, శ్రీశాంత్ కొంపల్లిలోని సిఎంఆర్ సెట్ కాలేజీలో బీటెక్ (సిఎస్సి)సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.ముఖేష్ దుందిగల్ లోని (యంయల్ఆర్ ఐటి) కాలేజీలో ట్రిపుల్ ఇ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. జవదుద్దీన్ (బివిఆర్ఐటిఎన్)నర్సాపూర్ కాలేజీలో ఐటి థర్డ్ ఇయర్ చదువుతున్నాడు.రాజేశ్వరి కొంపల్లిలోని సీఎంఆర్ ఈసీ కాలేజీలో బిటెక్ (ఐటీ) సెకండ్ ఇయర్ చదువుతున్నది. ఎంపికైన వీరందరూ నవంబర్ ఆరో తారీకు నుంచి పదవ తారీకు వరకు జమ్మూలోని యూనివర్సిటీ ఆఫ్ జమ్ము ఇండోర్ స్టేడియంలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మిగితావి వారం రోజులు తొలగిస్తాం..







**- టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 24 (ఆంధ్ర ప్రభ):**మధుబన్ కాలనీలో ఉన్న మిగతా అక్రమాలను స్వచ్ఛందంగా తొలగించాలని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆదేశించారు.లేనిపక్షంలో మరో వారం రోజుల్లో మిగతా అన్నిటిని తొలగిస్తామని హెచ్చరించారు. ఫుట్?పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యకు తలెత్తుతుందని తెలిపారు.నిర్మాణాలన్నీ నిబంధనలకు విరుద్ధంగా వెలిశాయని అన్నారు.కూల్చివేతలలో చైన్ మెన్ లు రమేష్,కరణ్ తదితరులు ఉన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఫుట్ పాత్ ల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపారు. డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీ ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు.ఇష్టారాజ్యంగా ఫుట్ పాత్ లను ఆక్రమించుకున్న దుకాణాలు,డబ్బాలు తొలగించారు. ఫుట్ పాత్ పై ఉన్న బండ్లను,షెడ్లు, దుకాణాలను కూల్చివేశారు. కూల్చివేతలను ఆయా దుకాణాల నిర్వాహకులు అడ్డుకున్నప్పటికీ అధికారులు వాటిని జేసీబీలతో కూల్చివేశారు. ఫుట్పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్? సమస్యకు తలెత్తుతుందని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. నిర్మాణాలన్నీ నిబంధనలకు విరుద్ధంగా వెలిశాయని అన్నారు. కూల్చివేతలలో చైన్ మెన్ లు రమేష్, కరణ్ తదితరులు ఉన్నారు. మధుబన్ కాలనీలో ఉన్న మిగతా అక్రమాలను స్వచ్ఛందంగా తొలగించాలని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆదేశించారు. లేనిపక్షంలో మరో వారం రోజుల్లో మిగతా అన్నిటిని తొలగిస్తామని హెచ్చరించారు.ఫుట్పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యకు తలెత్తుతుందని తెలిపారు.నిర్మాణాలన్నీ నిబంధనలకు విరుద్ధంగా వెలిశాయని అన్నారు. కూల్చివేతలలో చైన్ మెన్ లు రమేష్,కరణ్ తదితరులు ఉన్నారు.

# 5వ జాతీయ నీటి అవార్డు 2024ను ఉత్తమ పౌర సమాజం విభాగంలో ప్రత్యేక అవార్డు..





**రామాయంపేట,అక్టోబర్24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ (ఎస్ఎంఎస్ఎఫ్) జల్ శక్తి మంత్రిత్వశాఖ, జలవనరులశాఖ నది అభివృద్ధి,భారత ప్రభుత్వ గంగా పునరుజ్జీవన మంత్రిత్వశాఖ ద్వారా ప్రతిష్టాత్మకమైన 5వ జాతీయ నీటి అవార్డు 2024ను ఉత్తమ పౌర సమాజం విభాగంలో ప్రత్యేక ప్రస్తావనతో అందుకుంది. ఎస్ఎంఎస్ఎఫ్ వాటర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ వర్షపు నీటిని సేకరించడం, నిల్వచేయడం,భూగర్భ జలాలను తిరిగి నింపడం, సాంప్రదాయ నీటి వనరులను పునరుద్ధరించడం వినూత్నమైన,తక్కువ-ధర సాంకేతికతల ద్వారా సురక్షితమైన తాగునీటికి ప్రాప్యతను ప్రోత్సహించడం జరుగుతుంది.వాష్ (నీరు, పారిశుద్ధ్యం,పరిశుభ్రత) ప్రవర్తన మార్పును ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.ఎస్ఎంఎస్ఎఫ్ వాటర్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్ వర్షపు నీటిని సేకరించడం నిల్వ చేయడం,భూగర్భ జలాలను తిరిగి నింపడం,సాంప్రదాయ నీటి వనరులను పునరుద్ధరించడం వినూత్నమైన,తక్కువ-ధర సాంకేతికతల ద్వారా సురక్షితమైన తాగునీటికి ప్రాప్యతను ప్రోత్సహించడం జరిగింది.వాష్ (నీరు, పారిశుద్ధ్యం,పరిశుభ్రత) ప్రవర్తన మార్పును ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది.భారత రాష్ట్రపతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ద్రౌపది ముర్ము అన్ని విభాగాల్లో మొదటి అవార్డు గ్రహీతలకు ప్రజెంటేషన్లు అందించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో క్యాబినెట్ మంత్రి సిఆర్ పాటిల్,రాష్ట్ర నీటి మంత్రులు,కార్యదర్శులు మిగిలిన అవార్డులను అందజేశారు.జల్ శక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి,వినీ మహాజన్,తొమ్మిది కేటగిరీల్లో 600కు పైగా దరఖాస్తులు వచ్చాయని పంచుకున్నారు.జ్యూరీ ప్యానెల్ అవార్డులు,ప్రత్యేక ప్రస్తావనల కోసం ముప్పై ఎనిమిది సంస్థలను ఎంపిక చేసింది.ఈ వారంలోనే, ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ కూడా "మోస్ట్ ట్రస్టెడ్ ఎన్ జిఓ" విభాగంలో ఫార్చ్యూన్ లీడర్షిప్ అవార్డుతో గుర్తింపు పొందింది. ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ యొక్క ట్రస్టీ అండ్ సీఈవో అయిన అంజలి మఖిజా,ఈ రెండు అవార్డులను ఆన్-ది-గ్రౌండ్ జోక్యాలకు మద్దతిచ్చిన భాగస్వాములకు "మాపై నమ్మకం ఉంచిన" గ్రామీణ సంఘాలకు ఈ రెండు అవార్డులను అంకితం చేశారు. దాని ప్రయత్నాలను బలోపేతం చేయండి.ఎస్ వి సెహగల్ ఫౌండేషన్ ఆహార భద్రత,నీటి భద్రత, గ్రామీణ భారతదేశం అంతటా కమ్యూనిటీ-నేతృత్వంలోని అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయడం వంటి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం ద్వారా గ్రామీణ భారతదేశంలో జీవితాలను మెరుగుపరచడానికి ఇరవై ఐదు సంవత్సరాలుగా పనిచేసింది. పదమూడు రాష్ట్రాలు మరియు 12,700 కంటే ఎక్కువ గ్రామాలలో పనిచేస్తున్న ఈ ఫౌండేషన్ నీటి నిర్వహణ, వ్యవసాయ అభివృద్ధి,పాఠశాల విద్యార్థుల జీవితాలను మార్చడంలో ప్రయత్నాల ద్వారా సామాజిక,ఆర్థిక,పర్యావరణ మార్పులను నడిపించే లక్ష్యంతో 5.27 మిలియన్ల ప్రజలను చేరుకుంది.ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ గ్రామీణ సమాజాలలో అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతూనే ఉంది.

## అంబేద్కర్ అభయహస్తం నిధులు వెంటనే విడుదల చేయాలి..?

**పుర్ర ప్రభాకర్,ఎర్రోళ్ల సంజీవయ్య డిమాండ్**



**కొల్చారం,అక్టోబర్ 24 (సూర్యరేఖ)** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయవస్తం పేరుతో స్వయం ఉపాధి రంగాలకు నిధులు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు, పుర్ర ప్రభాకర్,ఎర్రోళ్ల సంజీవయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం కూడా స్వయం ఉపాధి రంగాలకు ఎటువంటి నిధులు విడుదల చేయలేదని తెలిపారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే కూడా రెండు లక్షలు ఎక్కువగా ఇస్తామని చెప్పి ఒక కుటుంబానికి 12 లక్షల చొప్పున అంబేద్కర్ అభయహస్తం పేరుతో పథకాన్ని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని వెంటనే ప్రారంభించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎంపిక చేసే వారిలో తమ నిజాయితీని చాటుకోవాలని,దళితులకు అంతో ఇంతో ఉన్నటువంటి అసైన్మెంట్ భూములకు కూడా సంపూర్ణ పట్టాలు కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వచ్చేనెల నవంబర్ 3వ తేదీన ఎమ్మార్పీస్ రాష్ట్ర సదస్సు ఉంటుందని అసభకు ఎమ్మార్పీఎస్ నాయకులు అనుబంధ సంఘాలు,అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## మధుబన్ కాలనీలో ఫుట్పాత్ ఆక్రమణల కూల్చివేతలు..



**రాజేంద్రనగర్,అక్టోబర్ 24** ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఫుట్పాత్ ల ఆక్రమణల పై ఉక్కుపాదం మోపారు. డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీ ప్రధాన రహదారులకు ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ఇష్టారాజ్యంగా ఫుట్ పాత్ లను ఆక్రమించుకున్న దుకాణాలు, డబ్బాలు తొలగించారు. ఫుట్ పాత్ పై ఉన్న బండ్లను, షెడ్లు, దుకాణాలను కూల్చివేశారు. కూల్చివేతలను ఆయా దుకాణాల నిర్వాహకులు అడ్డుకున్నప్పటికీ అధికారులు వాటిని జేసీబీలతో కూల్చివేశారు. ఫుట్పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్యకు తలెత్తుతుందని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. నిర్మాణాల న్నీ నిబంధనలకు విరుద్ధంగా వెలిశాయని అన్నారు. కూల్చివేతలలో చైన్ మెన్ లు రమేష్, కరణ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాసేవ చేస్తే..తప్పుడు ప్రచారాల

**మన్నే సాయిచరణ్**




**కొల్చారం,అక్టోబర్ 24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం సంగయ్య పేట గ్రామానికి చెందిన మన్నె సాయిచరణ్ ప్రజల కోసం సేవ చేస్తూ ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటే ఒక చానల్లో తప్పుడు ప్రచారాలు రాస్తున్నారని మన్నే సాయిచరణ్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజాసేవ చేయడం తప్పు..ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం నేరమా..అని ఆయన ప్రశ్నించారు. నేను సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ప్రజలకు సేవ చేయడానికి నాకు ఎంతో ఇష్టమని,నేను ఏమైనా తప్పు చేస్తే నిరూపించి చట్టపరమైన చర్య తీసుకోవాలని,ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేస్తే లేనిపోని ఆరోపణలతో వార్తలు రాయడం ఎంతవరకు సమంజసం సాయి చరణ్ అన్నారు.నాపై ఏదైనా తప్పుడు ఆరోపాలు ఉంటే వెంటనే రుజువు చేయాలని సాయి చరణ్ డిమాండ్ చేశారు.

**– కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..**

నాపై తప్పుడు వార్తలు రాసిన విలేకరులపై కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని సాయి చరణ్ తెలిపారు.నాపై తప్పుడు వార్త రాసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్..



**శివంపేట,అక్టోబర్ 24 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట్ మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, శివంపేట మండల ప్రజాప్రతినిధులు వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. శివంపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు మాధవరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సుధీర్ రెడ్డి,సులోచన ధర్మారెడ్డి ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొట్టుముక్కుల, నవీన్,వీరేష్,బలవంత రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,గోమారం మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మండల్ సీనియర్ నాయకులు,రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి..





**పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..**
**పిల్లలకు అందించే భోజనం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలి..**
**పాలకుర్తి మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**

**పెద్దపల్లి,అక్టోబర్ 24(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ సెంటర్,జయ్యారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పాఠశాలల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని,పరిసరాలను శుభ్రం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల పారిశుధ్యంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు అందించే మధ్యాహ్నం భోజనం ,అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం నాణ్యత అంశంలో అప్రమత్తంగా ఉండాలని,అంగన్వాడి కేంద్రాలలో గుడ్లు,తదితర వాటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని,బేస్ లైన్ టెస్ట్ సమర్ధవంతంగా నిర్వహిస్తూ క్రమ పద్ధతిన విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు.పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులు సమర్ధవంతమైన టీ.ఎల్.ఎంలను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.పూట్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఔట్ పేషెంట్ సేవలను కచ్చితంగా అమలు చేయాలని,ఓపి సమయాలు వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను,అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాటి పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులు జీవించుకోలేని బీఆర్ఎస్ పార్టీ..

**అభివృద్ధి పనులు అడ్డుకుంటే ఊరుకునేది లేదు..**
**కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్**



**కొల్చారం,అక్టోబర్ 24(సూర్యరేఖ)** ప్రతిపక్ష పార్టీల నాయకులు అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ నాయకులు ముక్తకంఠంతో హెచ్చరించారు. మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా వద్ద హర్షిత రెస్టారెంట్ ప్రాంగణంలో గురువారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన రెండు సంవత్సరాల క్రితం బస్తీ దవాఖాన మంజూరు అయిందన్నారు.గతంలో దవఖాన నిర్మాణ పనులు ప్రారంభమై పిల్లర్ గుంతలు తీసారన్నారు. కాగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామల యాదగిరి తన స్వార్థ ప్రయోజనాల కోసం దవాఖాన నిర్మాణ పనులు అడ్డుకొని గుంతలు పూడ్చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు టిపిసిసి కార్యదర్శి,నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంత్రి కొండా సురేఖ సంప్రదించి రాంపూర్ బస్తీ దవాఖాన గురించి వివరించగా తిరిగి నిర్మాణ పనులు చేపట్టమని అనుమతునిచ్చారన్నారు.ఈ క్రమంలో గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ప్రారంభానికి వచ్చిన మంత్రులు కొండా సురేఖ,దామోదర్ రాజనర్సింహల తో రాంపూర్ బస్తి దావాఖానా నిర్మాణ పనులు ప్రారంభించారు.అనంతరం మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో ఉండగా ఆవేశంతో అక్కడికి చేరుకున్న సామల యాదగిరి నా స్థలంలో బస్తీ దావఖాన పనులు ఎలా నిర్మిస్తారో చూస్తా అంటూ, మల్లేశంతో పాటు కాంగ్రెస్ నాయకులను దుర్భాషలాడుతూ భౌతిక దాడికి ప్రయత్నించాడన్నారు.ఈ విషయమై తాము స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు,జిల్లా ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు చేశామని, యాదగిరిపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదన్నారు. యాదగిరి బస్తీ దవఖాన స్థలాన్ని కబ్జా చేయాలని దురుద్దేశంతోనే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు అన్నారు. గతంలో కూడా స్టోన్ క్రషర్ యజమానులతో కుమ్మక్కై సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడు అన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్,ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి,నాయకులు గజినీ వెంకట్ గౌడ్, ఎల్లుగారు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు రాంరెడ్డి, శ్రీశైలం,మారెల్లి అనిల్ కుమార్,బద్రాా నాయక్, మహేందర్ రెడ్డి,వెంకటేశం, బండి మల్లేశం,నెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఇళ్లను కూల్చేందుకు యత్నిస్తే కాంగ్రెస్ పాతాళానికి తొక్కేస్తాం..

**మూసీ సుందరీకరణ పేరుతో.. పేదల ఇళ్లను కూల్చితే ఊరుకోం..**
**మూసీ పేరిట కాంగ్రెస్ భారీ దోపిడీ ప్లాన్...**
**మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**




**రాజేంద్రనగర్,అక్టోబర్ 24**మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజలను అన్యాయంగా ఇబ్బందులకు గురి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని,కూల్చేందుకు యత్నిస్తే కాంగ్రెసు పాతాళానికి తొక్కేస్తామని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని టికేఆర్ నగర్, భరత్నగర్ లో హైడ్రా బాధితుల ప్రాంతంలోని ఇండ్లను కూల్చివేస్తామంటూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ పరివాహక ప్రాంత ప్రజలకు భారతీయ జనతా పార్టీ వెంట ఉంటుందని,మీకు న్యాయం జరిగే వరకు తామంతా పోరాడుతామని వారిని కలిసి భరోసా కల్పించారు.భరత్నగర్ లో బాధితులతో నిర్వహించిన సమావేశంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయాల శంకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రజలకు ఎదో మేలు చేస్తావ్ అని నీకు అధికారాం ఇస్తే మా పేద ప్రజల ఇళ్లు ఎలా కూలుస్తావ్..పెద ప్రజల ఇల్లు కోల్పోయి ప్రాణాలతో చెలగాటం ఆడితే పాతాలానికి తోక్కుతారన్నారు. ఉన్నతాధికారులు,ప్రభుత్వమే గత వారి ఇళ్లకు అనుమతి ఇచ్చిందన్నారు.హైడ్రా పేఉతో హైదరాబాద్ శివారులో ఉన్న మురికి నీరు అంతా వచ్చి మూసీలో కలుస్తున్నప్పటికి దానికి పైపులైన్ ద్వారా ఎస్టిపిల్లు నిర్మించి ఫిల్టర్ చేసి మూసీలోకి వదిలిపేట్టాలన్నారు. కానీ ఆ ప్రక్రియ ఎక్కడ కూడా మొదలు పెట్టకుండా కట్టుకున్న ఇళ్లను కులుస్తాం అంటూ బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు.భవిష్యత్తులో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అనే విధంగా అసలు మూసీకి సంబంధించిన డిపిఆర్ ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉందా అని ప్రశ్నించారు.ఎటువంటి డిపిఆర్ లేకుండా ప్రభుత్వం ఏం చేయాలనుకుంటున్నారో ప్రజలకు స్పష్టం చేయకుండా ప్రజలకు సంబంధించిన సొంత ఆస్తులను ధ్వంసం చేసే అదికారం, కూల్చడానికి ప్రభుత్వానికి ఏం అధికారం ఉందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలకు అండగా నిలుస్తున్న బీజేపీపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు.ప్రజలకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ ఉద్యమిస్తుందన్నారు.మూసీ పేరుతో పేదలను రోడ్డుపాలు చేయాలని చూస్తే ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని మూసీలో ముంచేయడం ఖాయమన్నారు. బీజేపీ పేదల పక్షాన ఉంటుందని, మూసీ బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు.గతంలో అనేక పోరాటాలు చేసిన చరిత్ర మాది అని ఇప్పుడు ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఎలా చూస్తు ఊరుకుంటాం అనుకున్నారన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల వెంట ఉండి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ సీనియర్ బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీతగౌరీ శంకర్, కొమురయ్య, మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా..



**శివంపేట,అక్టోబర్ 24 (సూర్యరేఖ)** హత్నూర మండల దౌలతాబాద్ గ్రామంలో నూతన ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం ముఖ్యఅతిథిగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ, ఇన్చార్జ్ లు కొండ సురేఖ,స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకటేష్,మాజీ ఎంపీపీ వైలాల్ నర్సింహులు,వైసిపి పండుగల లక్ష్మీ, రవికుమార్,రామచందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఇబ్రహీం,ఆశయ రామ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,లింగారెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాందీపని డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఇనాగరేషన్ ప్రోగ్రాంకు హాజరైన శ్రీ విష్ణు పి.నాయర్..



**కామారెడ్డి,అక్టోబర్ 24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఇనాగ్రేషన్ ప్రోగ్రాం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ విష్ణు పి.నాయక్,లెఫ్ట్ నెట్ కార్నర్ కమాండింగ్ ఆఫీసర్ 12వ బిఏ ఎన్సిసి నిజాంబాద్ వారు ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం,ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం తోపాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య..

**చెగుంట,అక్టోబర్24(సూర్యరేఖ)**



కుటుంబ కళాలతో ఓ వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మాసాయి పేట మండలం పులిగుట్ట తండాలో గురువారం చేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...పులిగుట్ట తాండకు చెందిన మాలోతు నరసింహ (42) గత కొన్ని రోజులుగా సంసార విషయంలో కుటుంబసభ్యులతో గొడవ పడుతూ మత్తుకు బానిసై తరచూ గొడవ పడుతు ఉండేవాడు. బుధవారం రాత్రిభోజనం అనంతరం చూసేసిన రాత్రి ఇంట్లో చూడగా ఎక్కడ లేకపోవడంతో ఉదయం వ్యవసాయ పొలంవద్ద సీతాఫల్ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## చేగుంటలో శ్యామ్ మామ్ పై సమీక్ష సమావేశం..




**చేగుంట,అక్టోబర్ 24 (సూర్యరేఖ)** పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు బరువు తగ్గ ఎత్తు,వయసుకు తగ్గ బరువు పోషక లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామాయంపేట సిడిపిఓ స్వరూపరాణి అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్ఎం అంగన్వాడి ఆశా వర్కర్లకు గురువారం శ్యామ్ మామ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం రామాయంపేట ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి,డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ...పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల వయసు వరకు పిల్లలు వయసుకు తగ్గ బరువు బరువు తగ్గ ఎత్తుతో పాటు పోషక లోపాలు లేకుండా చూడాలని వారు సూచించారు.అంగన్వాడి కేంద్రాల్లో పోష్టికాహారము గుడ్లు పాలు సరఫరా అవుతున్న వాటిని సక్రమంగా వినియోగించే విధంగా వారు తల్లిదండ్రులకు ఆరోగ్య సలహాలతో పాటు వైద్య సూచనలను తెలియజేయాలని వారు పేర్కొన్నారు.జాగ్రత్తలు తీసుకున్న సక్రమంగా వయసుకు తగ్గ బరువు బరువు తగ్గ ఎత్తు లేని పిల్లలను వైద్య పరీక్షలు నిర్వహించి లోపాలను గ్రహించాలని తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,